NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 3-3-2025





## ఉగాది రోజున గద్దర్ అవార్డుల ప్రధానం.. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



కూకట్ పల్లి మార్చి 2 నీలగిరి వార్త

ప్రజానాట్యమండలి కళాకారుడు అమరుడు గద్దర్ అవార్డులను ఉగాది రోజున ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాటక పోటీలు నిర్వహించి నాటకాలను ప్రదర్శించే కళాకారులకు కూడా అవార్డులు ఇస్తామన్నారు. గడిచిన 10 ఏళ్లలో రాష్ట్రంలో నంది అవార్డులు గత ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. సినిమా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి గద్దర్ అవార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంతకుముందు ప్రకటించిన విషయం ఆయన గుర్తు చేశారు. గత 15 ఏళ్లలో కళాకారులను గుర్తించని గత ప్రభుత్వం విశేష ప్రతిభ కనబరిచిన వారిని పక్కన పెట్టిన గత కేసీఆర్ సర్కార్ కళాకారులను విస్మరించిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే గద్దర్ అవార్డులు ఇవ్వడం కోసం ముందు వచ్చిన విషయాన్ని ప్రతి కళాకారుడు సినీ చిత్ర పరిశ్రమ గమనించి ప్రభుత్వానికి తోడ్పాటు ఇవ్వాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కోరారు.

## కెబిఆర్ పార్కు చుట్టూ ఫ్లై ఓవర్లు వద్దంటూ కోర్టుకెక్కిన కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ రెడ్డి



కూకట్ పల్లి మార్చి 2 నీలగిరి వార్త

ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి కేబీఆర్ పార్కు చుట్టూ ప్రభుత్వం అండర్ పాసుల్ ఫ్లైఓవర్లు నిర్మించవద్దంటూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఫ్లై ఓవర్ల వల్ల తన నివాసంలో కొంత భూభాగం పోతుందని దీనిపై పునరాలోచన చేయాలంటూ గత ప్రభుత్వ తాలూకాలోనే జిహెచ్ఎంసిని ఆయన కోరారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఫ్లైఓవర్లు అండర్ బైపాస్ విషయం తెరపైకి తేవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కెబిఆర్ పార్కు చుట్టూ సున్నిత ప్రదేశం కావడం అక్కడ భారీ నిర్మాణాలు చేస్తే మూగజీవాలకు ఇబ్బంది కలుగుతుందని ఆయన తన పిటిషన్ లో పేర్కొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడం వల్ల కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్ల విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## తెలంగాణ ఆర్టీసీ సిటీ బస్సుల్లో క్యూఆర్ కోడ్‌తో స్కానింగ్ సదుపాయం



కూకట్ పల్లి మార్చి 02 నీలగిరి వార్త

తెలంగాణ ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ భారీ ఊరటనిచ్చింది. హైదరాబాద్ సిటీ బస్సుల్లో ఆన్ లైన్ టికెట్ విధానం అమలు చేసింది. చిల్లర సమస్యకు స్వస్తి చెప్పింది. సిటీ బస్సుల్లో నిన్న శనివారం నుండి క్యూఆర్ కోడ్‌తో స్కానింగ్ సదుపాయం కల్పించింది. యూపీఐ పేమెంట్ ద్వారా టికెట్ తీసుకునే వెసులుబాటు తెలంగాణ సిటీ బస్సులో సౌకర్యం కల్పించింది. ఎ ఎఫ్ సి సిస్టం ద్వారా ఆర్టీసీ ఆన్ లైన్ టికెటింగ్ జారీ చేస్తోంది. త్వరలో మరిన్ని ఆన్ లైన్ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ తెలిపింది.

## జర్నలిస్టు రఘు మృతి బాధాకరం

**జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం**

**జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉండాలి**

**జర్నలిస్టు రఘు చిత్రపటానికి నివాళులర్పించిన మందకృష్ణ మాదిగ.**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 02

మునగాల:ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు జర్నలిస్టు పడిశాల రఘు మృతి తనకు ఎంతో బాధ కలిగించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రఘు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఆదివారం కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలోని రఘు నివాసానికి వెళ్లి మాదిగ జర్నలిస్టు ఫోరం, ఎంఆర్పిఎస్ నాయకులు తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మీడియా రంగంలో సుదీర్ఘ కాలం అనుభవం ఉన్న రఘు సమాజంలో మార్పునకు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం నిస్వార్థంగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. రఘు కుటుంబానికి మాదిగ జర్నలిస్టు ఫోరం ఎమ్మార్పీఎస్ పక్షాన అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు పిడమర్తి గాంధీ, ఎంఎస్పి రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎం.ఎస్.పి, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎం జె ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చీమ శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లాఅధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, బెజవాడ శ్రావణ్, రావి స్నేహలత చౌదరి, తమలపాకుల లక్ష్మీనారాయణ గుడిపాటి కనకయ్య, ఏపూరి సునీల్ రత్నాకర్, మిట్టగనుపుల మోషయ్య, మల్లెపంగు సూరి, మొలుగూరి సైదులు, కర్ల విజయరావు ,ధనమూర్తి,సాయి, కాంపాటి గోపి, మాదాసు రవి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్షన్..ఖల్ నాయక్..!

**విద్యుత్ శాఖలో ఓ అధికారి అవినీతి బాగోతం..?**

**మీటర్ల మాయగాళ్లు..ఒకచోట అడ్రస్.. మరోచోట మీటరు..!**

**ప్రభుత్వ ఉద్యోగికి అసైన్మెంట్ స్థలాల్లో గృహ నిర్మాణం..ఆపై అద్దెలకు..ఎలా..?**

**ఎన్ని ప్రదేశాలు మారినప్పటికీ..పైసా వసూల్ లో మాత్రం తగ్గేదెలా..?**

బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ ) : నీలగిరి వార్త

ఒక చోట ఉండాల్సిన మీటరు మరోచోట ఉండటం..ఓ దుకాణంలో ఉన్న మీటరుకు అసలు నెంబరు లేకపోవడం.. మార్చిన మీటర్లు ఎక్కడ నుంచి తీసుకొస్తున్నారో తెలియదు..!తీసేసిన పాత మీటర్లు ఏమవుతున్నాయో తెలియనివ్వరు..!ఇవి ప్రస్తుతం ట్రాన్స్‌కోలోని విద్యుత్ వినియోగ చార్జీల వసూలు విషయంలో జరుగుతున్న అక్రమాలు.సామాన్య మానవుడికి ఒక్క మీటరు ఇవ్వాలంటే వంద రకాల కొర్రీలు పెట్టే విద్యుత్తుశాఖ అధికారులకు ఆయా మీటర్ల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.కాగా గతంలో మరికొన్ని మీటర్లు దానికి నిదర్శనంగా నిలుస్తుండగా..కేవలం వారి దృష్టికి వచ్చిన, ఎవరైనా ఫిర్యాదులు చేసిన వాటిపైనే గుట్టుచప్పుడు కాకుండా చర్యలకు ఉపక్రమించడం పలురకాలఆరోపణలకు తావిస్తోంది.

**మీటర్లు మాయం..ఎక్కడ ఉన్నట్లు.. ఏమైనట్లు..?**

గృహ,వాణిజ్యం వినియోగం ఏదైనా మీటర్లు పొందిన తర్వాత ప్రతి నెల వినియోగదారులు వాడిన యూనిట్ల ఆధారంగా బిల్లులు చెల్లించాల్సి వస్తుంది.అయితే స్పాట్ బిల్లర్లు ఆయా మీటర్లకు సంబంధించి బిల్లులు తీస్తూ ఉంటారు.ఆయా మీటర్లలో ప్రతి నెలా ఎన్ని యూనిట్లు వినియోగించారన్నది వారికి పూర్తి స్థాయి అవగాహన ఉంటుంది.దాన్నే అదునుగా సుకుంటున్న కొందరు స్పాట్ బిల్లర్లు అత్యధికంగా బిల్లులు వచ్చే వినియోగదారులతో కుమ్మక్కయి అక్రమాలకు పాల్పడుతున్నారు.పాత మీటర్ల స్థానంలో కొత్త మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలుస్తుండగా అసలు పాతవి ఎటుపోతున్నాయి..? కొత్తవి ఎక్కడి నుంచి వస్తున్నాయనే దాని పై స్పష్టత రావాల్సి ఉంది.అలా ఒకటి కాదు రెండు ఒకే దుకాణానికి సంబంధించి మూడు మీటర్లు మార్చిన ఘటనతో విద్యుత్ శాఖలో మరోసారి కలకలం రేపింది.కాగా ప్రస్తుతం ఉన్న మీటర్లను పరిశీలిస్తే ఈబీఎస్ (ఎనర్జీ బిల్లింగ్ సిస్టం)లో అవి ట్రేస్ అవ్వకపోవడం గమనార్హం. కాగా పాడయిపోయిన మీటర్లను బాగుచేయించి ఆయా మీటర్లను ఇలాంటి అక్రమాలకు వాడుకుంటున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది.అయితే మీటర్ల మార్పుకు సంబంధించిన కేసుల్లో ఒకరిద్దరు చేసిన తప్పిదానికి ఇతర సిబ్బంది సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నట్టు తెలుస్తోంది..

**ఉన్నతాధికారులకు తెలియకుండానే జరుగుతోందా..?**

అయితే ఈ అక్రమాల్లో కొందరు అధికారుల పాత్ర కూడా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారికి తెలియకుండా మీటర్ల మార్పిడి ఎలా సాధ్యమన్న వాదన వినిపిస్తోంది.మీటర్ల మార్పిడి సంబంధించి ఇటీవల ప్రకాశంజిల్లాలో వెలుగులోకి వచ్చిన ఓ మీటరు మరో ఇంటి అడ్రస్ పేరు మీద ఉండగా, అక్కడకు వెళ్లి విచారించిన తనిఖీ అధికారులకు ఆ ఇంటికి కొత్త మీటరు ఏర్పాటు చేసినట్టు గుర్తించారు.అయితే ఉన్నతాధికారులకు తెలియకుండా కొత్త మీటర్లు ఎలా బయటకు వచ్చాయనే విషయంలో పలు రకాల విమర్శలు వినిపిస్తున్నాయి. ఎక్కడైనా కొత్త మీటరు ఇవ్వాలంటే లైన్ ఇన్‌స్పెక్టర్‌హోనుంచి ఏ.ఈ వరకు అధికారులు పరిశీలించిన తర్వాతనే మీటరు మంజూరు చేస్తారు.ఆయా ప్రాంతంలో స్తంభాలున్నాయా..? లేవా..? లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని కొత్త కనెక్షన్లు ఇస్తూ ఉంటారు.అంతటిస్థాయిలో పరిశీలించే అధికారులకు మార్చిన మీటర్ల స్థానంలో కొత్త మీటర్లు ఏర్పాటు చేసే విషయం తెలియకుండా ఎలా ఉంటుందన్న ప్రశ్న తలెత్తుతోంది.అయితే ప్రతి మూడు,నాలుగు నెలలకోసారి లైన్ ఇన్‌స్పెక్టర్ స్థాయి వ్యక్తి బిల్లింగ్‌కు వెళ్లాల్సి ఉండగా..ఎక్కడైతే మీటర్ల మార్పిడి జరిగిన ఇళ్లు ఉన్నాయో..?అక్కడ అంతకుముందే బిల్లు కొట్టారని చెబుతుండగా..సంబంధిత స్పాట్ బిల్లర్లను సంప్రదించిన సమయంలో తామే బిల్లింగ్ చేసినట్టు చెప్పడంతో ఆయా సిబ్బంది వెనుదిరుగుతున్నట్టు సమాచారం.(...పూర్తి వివరాలతో మరో రెండు రోజుల్లో ప్రత్యేక కథనంతో వీక్షకుల ముందుకు నీలగిరి వార్త దినపత్రికలో రానున్నది..)




## మాజీస్పీకర్ కీ.శే దుద్దిళ్ళశ్రీపాదరావు గారి 88వ జయంతి ఉత్సవాలు

**ఘనంగా నిర్వహించిన తెలంగాణా బ్రాహ్మణ సేవాసమితి**



రంగారెడ్డి జిల్లాప్రతినిధి ,నీలగిరివార్త

ఉదయం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గౌరవనీయులు మాన్యశ్రీ కీర్తిశేషులు దుద్దిళ్ళ శ్రీపాదరావు మాజీ శాసనసభ్యులు మాజీ స్పీకర్ గారి 88వ జయంతి ఉత్సవాలు ఘనంగా తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపా రామశర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి మరియు తుర్కయంజాల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మరియు తుర్కయంజాల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ మరియు తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు,ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు కోశాధికారి మంత్రిసునీల్,కానాలశ్యాంసుందర రావు,మరియు రంజిత్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపారామారావుశర్మ,మున్సిపాలిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జగదీష్, కార్యదర్శి శ్రీవాత్సవ,మహిళా సభ్యులు బిందు మాధవి, సౌమ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీ కరుణాకర్ రావు,కార్యదర్శి గూడ రాజేశ్వరరావు జిల్లాఉపాధ్యక్షులు నర్వ రాఘవేందర్,జిల్లాప్రధాన కార్యదర్శి గూడజయరాం మరియు మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ వెల్దండశ్రీనివాస్ రావు, నర్సింహారావు మరియు సుదర్శనం రామక్రిష్ణ మరియు ఇతర బ్రాహ్మణ బంధువులు పాల్గొనిఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణ బంధువుల వినియోగార్థం అపరకర్మకార్యక్రమాల కొరకు భవననిర్మాణార్థం అనువైన భూమిని కేటాయించమని కోరడంతో స్థానిక శాసనసభ్యులు అంగీకరించి సుముఖత వ్యక్తపరుస్తూ సానుకూలంగా స్పందించారు. తదుపరి ఒక బ్రాహ్మణ మహిళకు శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్టు తరఫున రు.6000/- చెక్కును అందచేసారు.

## బిగ్ టీ వి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ గ్రాండ్ సక్సెస్

**మలక్ పేట్ యశోద హాస్పిటల్ వైద్య బృందంచే వైద్యం**

**ఉచితంగా మందుల పంపిణీ**

**కార్పొరేట్ వైద్యం అందించడం పట్ల బిగ్ టీవి కి కృతజ్ఞతలు**



దేవరకొండ నీలగిరి వార్త

గ్రామీణ పేద ప్రజలకు వైద్యం అందించడం కోసం న్యూస్ చానల్స్ ముందుకు రావడం అభినందనీయమని కొండమల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు.బిగ్ టీవి ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పే యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో పసునూరి యుగేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం కొండమల్లేపల్లి లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. బిగ్ టీ వి మెగా మెడికల్ క్యాంపులో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 202 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో 20 మందితో కూడిన వైద్య బృందం పాల్గొనగా రాండమ్ బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్, ఈసీజీ, టుడి ఏకో, బోన్ మినరల్ డెన్సిటీ, కంటి, దంత పరీక్షలు తోపాటు కార్డియాలజీ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ జనరల్ పీడియాట్రిషన్ విభాగాలకు సంబంధించిన ప్రముఖ వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఒక్కొక్కరికి ఐదు రోజులకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 30 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నందున క్యాంపులో వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ తో నెలరోజుల వ్యవధి లోపు వస్తే ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని దిల్ షుక్ నగర్‌కు చెందిన హాసన్ కంటి వైద్య సిబ్బంది పేర్కొన్నారు.గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం పరిధిలో హైదరాబాద్ మలక్ పేట్ కు చెందిన కార్పొరేట్ హాస్పిటల్ యశోద హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం, కార్పొరేట్ వైద్యాన్ని అందించడం పట్ల స్థానికులు బిగ్ టీవి యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో బిగ్ టీవి ముందుకు సాగాలని, ఇంకా పెద్ద ఎత్తున మెగా మెడికల్ క్యాంపులు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సలహాదారులు యుగంధర్ రెడ్డి, బిగ్ టీవిదేవరకొండ డివిజన్ రిపోర్టర్ కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, మలక్ పేట్ యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, క్యాంపు ఇంచార్జ్ శ్రీధర్, వైద్య బృందం తో పాటు లింగం, సాయి, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహానికి పరీక్ష ప్యాడ్లు పెన్నులు సామాగ్రి అందజేత

**ఇంటర్ విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పరీక్ష సామాగ్రి అందజేసిన న్యాయవాది మద్దిమడుగు రామస్వామి**

**ఈనెల ఐదు నుండి వార్షిక పరీక్షలు**

**పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించిన న్యాయవాది**

**చదువు ప్రాధాన్యతపై ఉపన్యాసం ఇచ్చిన న్యాయవాది**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన న్యాయవాది మద్దిమడుగు రామస్వామి సొంత ఖర్చులతో దేవరకొండ పట్టణంలోని షెడ్యూలు కులముల బాలికల కళాశాలలోని 20 మంది విద్యార్థినిలకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండడంతో వారికి పరీక్ష ప్యాడ్లు పెన్నులు పరీక్ష సామాగ్రిని ఆదివారం ఆయన విద్యార్థినీలకు అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది మద్దిమడుగు రామస్వామి మాట్లాడుతూ ఈనెల 5, నుండి జరిగే వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడానికి పరీక్షలు ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని వారికి తెలిపారు. బాలికల విద్య ప్రమాణాల గురించి భవిష్యత్తు లక్ష్యాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వార్డెన్ మద్దిమడుగు రుణాదేవి దాత మద్దిమడుగు రామస్వామి ని అభినందించారు. పేద విద్యార్థినిల కోసం స్వచ్ఛంద సంస్థలు మరింత ప్రోత్సాహక సహాయం అందించడం కోసం ముందుకు రావాలని ఆమె తెలిపారు.



## చిన్న శంకరంపేట పీ.హెచ్. సీ.దవాఖాన తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 02:

మెదక్ జిల్లాలోని చిన్నశంకరం పేట మండలం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారు లను ఆదేశించారు.చిన్న శంకరంపేట ఆర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు.పీ హెచ్ సిలోని ఇన్ పేషంట్ వార్డ్,ల్యాబ్,టీకాలు ఇచ్చే గది,ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.వైద్య సేవల కోసం పీ హెచ్ సి కి వచ్చిన రోగులను పలుకరించి,వారికి అందుతున్న వైద్య సేవల తీరు గురించి అడిగి తెలుసుకు న్నారు.కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ బాధితులకు యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ తన స్వంత ఖర్చులతో అందజేత





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 02:

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం నస్కల్ గ్రామంలో ఎమ్మ రాజ్యం అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మరణించ డం జరిగింది.అట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి తీసుకెళ్లగా లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మలవత్ బాబు,సిద్దయ్య రాజు,రవి,స్వామి,నాగరాజు, మల్లేష్,తో పాటు తదితరులు పాల్గొనడం జరిగింది.అలాగే రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చంద్రం అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం రోజు వారి ఇంటి వద్దకు వెళ్లి ఆ కుటుంబానికి 5000 రూపాయలు, 25 కిలోల బియ్యం,నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యం,గ్రామస్తులు,యువకులు,మహిళలు లీలా గ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగింది.అలాగే తుజాల శ్రీనివాస్ గౌడ్ కుమార్తె శృతి భనుచందర్ గౌడ్ వివాహ వేడుకలకు హాజరైన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఈ కార్యక్రమంలో ప్రెస్ మిత్రులు,లీలా గ్రూప్ సభ్యులు హాజరు కావడం జరిగింది.

## 1986 87 విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నీలగిరి వార్త పాలకీడు

పాలక వీడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 1986 87 లో పదవ తరగతి చదువుకున్న 38 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సజ్జాపురం మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి. బైరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కిష్టి పాటు వెంకటరెడ్డి సత్యనారాయణ రెడ్డి. పుత్తూరు సత్యనారాయణ రెడ్డి అందే లక్ష్మీనరసయ్య కాటా కోటిరెడ్డి మా శెట్టి శేఖర్ గులాం రసూల్ దామెర పద్మ తాడిశెట్టి శ్రీనివాస్ నేలం టి నరసింహ. గుండ్రెడ్డి నర్సిరెడ్డి వెంకయ్య ఉపాధ్యాయులు ఆ రిబంటి సీతారాములు మువ్వా రామారావు మందపూడి వీరభద్ర శర్మ బి సత్తయ్య చావా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగ శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి వార్ల కళ్యాణం



భక్తి పారవశ్యంతో పులకరించిన భక్తులు



గట్టుప్పల్ మండలం తేరటుపల్లి పద్మశాలి కుల దైవమైన శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 80వ, వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం గణపతి పూజ ,స్వస్తి వాచనం, బేరి పూజలతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సుప్రభాత సేవతో మొదలుకొని శివునికి రుద్రాభిషేకం భావన ఋషి భద్రావతి ,మార్కండేయ స్వామి, శివ స్వాహాకార యజ్ఞం వేద పండితులు బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ, పాల పవన్ శర్మ మంత్రోచ్ఛారణతో ఘనంగా నిర్వహించారు. రాత్రి సింహాలగ్నమున శ్రీ పార్వతి పరమేశ్వర్ల కళ్యాణ మహోత్సవాన్నీ, ఉత్సవమూర్తులను అత్యంత సుందరంగా అలంకరించి కళ్యాణనిర్వాకులచే కన్నుల పండువగా నిర్వహించారు.

భక్తి పారవశ్యంతో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, మహిళలు నివాళులు మంగళ హారతులతో విచ్చేసి కళ్యాణం తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కర్నాటీ వెంకటేశం, తాజా మాజీ సర్పంచ్ వీరమల శ్రీశైలం, మాజీ ఎంపిటిసి గోరిగె సత్తయ్య, మాజీ సర్పంచ్ మల్ల శ్రీశైలం, పద్మశాలి సంఘం కమిటీ, ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ ఆటో కన్సల్టెంట్ నూతన అధ్యక్షుడిగా మల్లేశం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ ఆల్ టు వీలర్ ఆటో కాన్సల్టెంట్ నూతన అధ్య క్షునిగా ఎన్నికలు నిర్వహించగా ఎన్నికలలో అధ్యక్షునిగా ఆడేపు మల్లేశం విజయం సాధించారు అధ్యక్షుడు మరియు యూనియన్ సభ్యులు అందరూ కలిసి యూనియన్ అధ్య క్షుడు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికున్న వారిలో వైస్ ప్రెసిడెంట్ గడ్డం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కోడం కనకయ్య క్యాషియర్ గూడూరి నరేష్ కుమార్ సంయుక్త కార్యదర్శి బొమ్మ కంటి మహేష్ ముఖ్య సలహా దారులు కోడం శ్రీనివాస్ అల్లాడి మారుతి



గౌరవధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ ఆటో కన్సల్టెంట్ యూనియన్ సభ్యులందరు అభినందనలు వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందినా బెగరిలక్ష్మీ శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు హైదరాబాద్ లో చనిపోవడం జరిగింది. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ఆదివారం బెగరి లక్ష్మీ కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బెగరి లక్ష్మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. బాదలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒట్లం భూమయ్య, నర్వ శంకర్,ప్రకాష్, దేవరాజ్,మసాని పెట్ చిన్న సాయిలు, మెంబర్ కాశిరం,గౌతమ్, విట్టల్, రమేష్,శేఖర్, రమేష్ ,పోతురాజు సాయిలు, కొల్పుల కాశిరం,సాయిలు తదితరులు ఉన్నారు.



## కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కరాటేతో ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం పెంపొందుతాయని జిల్లా కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య అన్నారు. ఆదివారం మహాలింగేశ్వర్ గార్డెన్ లో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఎగ్జామినేర్ కరాటే సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో కరాటేలో శిక్షణ పొందిన దాదాపు150 మంది విద్యార్థులకు వివిధ కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండ దేవయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత 35 సంవత్సరాల నుండి రాజన్న జిల్లాలో కరాటే శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు మెడల్స్ సాధించడం జరిగిందని కరాటే లో మన్నాను సేవలు అభినందనీయమని కరాటే నేర్చుకొని భవిష్యత్లో క్రీడల్లోనూ రాణించిడంతో ఉన్నత విద్య ఉత్తమమైన ఉద్యోగాలు పొందడంలో ఈ సర్టిఫికెట్లు ఉపయోగపడతాయని తెలిపారు అనంతరం విద్యార్థులకు కరాటే ప్రశంసా పత్రాలను బెల్టులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లహరి శేఖర్ మాజీ సర్పంచ్ గంగాధర్ సీనియర్ కరాటే బ్లాక్ బెల్ట్ గ్రహీత దండగల తిరుపతి అర్జున్ సింగ్ శిక్షణ పొందుతున్న తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్య, ఉపాధి,రాజకీయ రంగాల్లో చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





అంతరించి పోతున్న బీసీల కుల వృత్తులు కాపాడుటకు ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలనీ బిసి సాధికారిత సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చితికి పోతున్న బీసీ కులాల బ్రతుకులు బాగుకై రానున్న బడ్జెట్లో బీసీల సంక్షేమంకు అధిక నిధులు కేటాయించాలనీ కోరారు. రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం సమన్వయ కమిటీ సమావేశం జిల్లా బీసీ సాధికారిత సంఘం ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పాల్గొన్నారు. సమావేశంలో కథలాపూర్ మండల బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులుగా గుండారపు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి రమేష్ యాదవ్, మేడిపెల్లి మండల అధ్యక్షులుగా ఆదే లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, బీమారం మండలం అధ్యక్షులుగా సుధవేని భూమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శనిగరపు స్వామి లను, జిల్లా మీడియా కన్వీనర్గా తొగరి కరుణాకర్ లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రకటించారు. అనంతరం కొండ దేవయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న 2025-2026 బడ్జెట్లో బీసీ జనాభ ప్రాతిపదికన బీసీ సంక్షేమం కొరకు నిధులు కేటాయించాలని, రోజు,రోజుకు అంతరించి పోతున్న బీసీ కులాల చేతి వృత్తులను కాపాడుట కొరకు అన్ని బీసీ కుల సంఘాలకు ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, అట్టి కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మొదట 50 రోజులు చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా, పటిష్ట వంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరగక పోవడం వలన చాల కుటుంబాలు సర్వేలో నమోదు కాకపోవడంతో, ప్రభుత్వం రెండవ సారి 12 రోజులు చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన రీ సర్వే కూడ, ప్రభుత్వం నిర్ణయించిన గడువు సరిపోక సంపూర్ణంగా జరుగలేదని , మరొక 15 రోజుల గడువును పెంచి సంపూర్ణంగా సర్వే పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.సంపూర్ణంగా కులగణన జరగకపోతే బీసీల జనాభ తగ్గి బీసీలకు విద్య, ఉపాధి,రాజకీయ రంగాలతో పాటుగా సంక్షేమ కార్యక్రమాలు తగ్గుతాయని నరేందర్ అన్నారు.

బీసీ సాధికారిత సంఘం బలోపేతం కావడానికి,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మేన్ కమిటీలతో పాటుగా అన్ని అనుబంధ సంఘాల కమిటీలను ఈ నెల 15 వరకు వేయాలని, అదేవిధంగా ఈ నెల చివర్లో బీసీ సాధికారిత సంఘం ప్రతినిధుల సదస్సును నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మండలాల అధ్యక్షులకు ప్రధాన కార్యదర్శులకు బీసీ సాధికారిత సంఘం అనుబంధ సంఘాలకు సంబంధించిన నియామక నమూనా పత్రాలను కొండ దేవయ్య, పొలాస నరేందర్ లు మండలాల వారీగా అందజేశారు.ఈ సమావేశానికి జిల్లా బీసీ సాధికారిత సంఘం సమన్వయ కమిటీ సభ్యులు గాజుల బాలయ్య బొప్పా దేవయ్య, తీగల శేఖర్ గౌడ్ ఆంకారపు మహేష్, గుజ్జే శివరామ్ గుజ్జే తార మెరుగు జల కమాగౌడ్ కందుకూరి చింతకుంట వెంకటేష్,కనపర్తి సుధాకర్, ఆదేపు చంద్రకళ ఇళ్లందుల వెంకటేష్ మెరుపుల మహేష్ సామనపెల్లి అనిల్ పెరుగు ఎల్లయ్య ముద్రాకోల వెంకన్న పుల్లూరి శ్రీనివాస్ సిహెచ్. రామస్వామి గౌడ్ మిడిదొడ్డి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మను ఠాగూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డి పేట్ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ ,మైనార్టీ మండల అధ్యక్షులు ఈమామ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గులాబ్ హుస్సేన్, నాగిరెడ్డి పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిన హనుమాన్లు, మన్నే వెంకట్, కిష్టయ్య, మొన్న కిషన్ ,సాయిలు, రాజు , దివిటి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన వలపి శెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గనికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.నూతన కార్యవర్గ సభ్యులైన సంఘ అధ్యక్షులుగా సిద్ధంశెట్టి రమణ, ప్రధాన కార్యకార్యదర్శిగా నంగులూరి వెంకటేశం, కోశాధికారి శిల వెంకట్ రాజయ్యనులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వలపిశెట్టి లక్ష్మీరాజ్యం గుప్తా మాట్లాడుతూ ఏ సంఘానికైనా నిరంతరం నిర్నిత కాలంలో ఎన్నికలు జరగాలని. అప్పుడే ప్రజాస్వామ్య బద్ధంగా ఏసంఘాలైన ,వ్యవస్థ అయినా ఏదైనా ముందుకు సాగుతుందని అలా సాగకపోతే నియంతృత్వం లోకి వస్తుందని ఎప్పుడైనా తనవంతు సహాయ సహకారాలు సంఘానికి ఉంటాయని తెలియజేయడం జరిగింది.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన బయాగోని నారాయణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరైన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, సాయిలు, రాము, గోపాల్, సంగమేష్, బాలప్ప, మల్లేష్, గోపాల్ గౌడ్ తదితరులున్నారు.

## నూతన అధ్యక్షుడిని సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ,మాజీ మున్సిపల్ చైర్మన్లు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన విద్యా రవి ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘానికి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శుభ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ. విద్యా రవి కి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ షెకావత్ అలీ, పోసానిపల్లి లింగం, ముజిబ్ తదితరులున్నారు.

## ఆర్యవైశ్య అభివృద్ధి సంఘం ఏకగ్రీవ ఎన్నిక

### శుభాకాంక్షలు తెలియజేసిన పట్టణ సంఘం పిఆర్ఓ వలపిశెట్టి భాస్కర్ గుప్తా.

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య అభివృద్ధి సంఘంకి జరిగిన ఎలక్షన్లలో ఏకగ్రీవంగా అధ్య క్షులు సిద్ధంశెట్టి రమణ గుప్త, కార్య దర్శి నంగునూరు వెంకటేశం గుప్త ,కోశాధికారి చీల వెంకట్రాజ్ గుప్తా,లకు అందరికీ అభినందనలు తెలియజేసిన కామారెడ్డి పట్టణ పిఆర్ఓ వలపిశెట్టి భాస్కర్ గుప్త.

## చందానగర్ నూతన ఫ్లైఓవర్ పనులు పూర్తి... త్వరలో ప్రారంభం



కూకట్ పల్లి మార్చి 2 నీలగిరి వార్త

చందానగర్ లింగంపల్లి అశోక్ నగర్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఫ్లైఓవర్ పనులు పూర్తి అయినవి నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ పనులు దాదాపు పూర్తయిన నేపథ్యంలో శనివారం సాయంత్రం నుండి తాత్కాలికంగా ఫ్లైఓవర్ పై రాకపోకలు అధికారులు ప్రారంభించారు. పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న సందర్భంగా అధికారులు వాహనాలను ఫ్లై ఓవర్ పై నుండి వాహనాలను మళ్లించారు. చందానగర్ నుంచి అశోక్ నగర్ వరకు 1.5 కిలోమీటర్ల మేర రూ 170 కోట్లతో ఫ్లై ఓవర్ నిర్మించారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్లైఓవర్ ప్రారంభించనున్నారు. కింద సర్వీస్ రోడ్డు పనులు డ్రైనేజీ పైపుల పునరుద్ధరణ కోసం తాత్కాలికంగా ఫ్లైఓవర్ పై నుండి రాకపోకలు అధికారుల అనుమతులతో సాగుతున్నాయి.

## ఎఫ్‌సిఐ కాలనీ సమస్యలు అధికారులకు కనిపించడం లేదా జనసేన ప్రశ్నిస్తుంది



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

నమస్తే శేరిలింగంపల్లి 8వ రోజు కార్యక్రమంలో భాగంగా మన శేరిలింగంపల్లి నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు మియాపూర్ డివిజన్ ఎఫ్ సి ఐ కాలనీ నందు ఉన్న పార్క్ మరియు అల్లూరి సీతా రామరాజు పార్కులను సందర్శించడం జరుగింది. అక్కడ అధ్వాన్నంగా ఉన్న చెత్త, చెదారం వల్ల ప్రజలకు ఏంతో ఇబ్బందిగా ఉంది, అలాగే చీకటి పడే సమయానికి కొన్ని అసాంఘీక కార్య కలాపాలు జరుగుతున్నట్లు స్థానిక ప్రజలు మా జనసేన నాయకులకు వివరించడం జరిగింది. అదే విధంగా కాలనీ వాసులకు అవసరమైన పార్క్ ఎంతో కాలంగా మురికి కూపంగా మారిందని, పక్కనే ఉన్న పాఠశాల నుండి వ్యర్థపదార్థాలు నిత్యం పార్క్ పరిసరాలలో వెదజల్లడం వలన మరింత అసౌకర్యంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పార్క్ ఎంట్రన్స్ వద్ద డ్రైనేజ్ లీకేజితొ అనునిత్యం చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించడానికి జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని జనసేన పార్టీ నాయకులు అక్కడి ప్రజలకు తెలిపారు. అదేవిధంగా మధ్యలో ఆపేసిన 40%ట్% రోడ్డు నిర్మాణం పనులు తక్షణమే ప్రారంభించాలని జనసేన పార్టీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు హరి నాయక్, అరుణ్ కుమార్, నిరంజన్, సుధాకర్, రాహుల్, రవితేజ, విశ్వనాథ్ , పద్మావతి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేదల పండుగ కాంగ్రెస్ ఉంటుంది

### పేదల సంక్షేమానికి పెద్దపీట... చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి భీం భరత



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి భీం భరత్ .నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన లిరూ 4.24000)రూపాయలు నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల ) విలువ గల లి9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.

ఆయన మాట్లాడుతూ లిఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి నిలుస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య,బి బ్లాక్ అద్యక్షులు మధుసూదన్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు ప్రభావతి,మాజీ ఎంపిపి బంధయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి,కొండల్ యాదవ్,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల,రాష్ట్ర యువజన నాయకులు గణపురం ప్రసాద్,శబరి నాథ్ రెడ్డి ,ఉపాధ్యక్షులు శివప్రసాద్,ప్రభాకర్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,మాజీ సర్పంచులు వడ్డె రాములు,పెంటయ్య,ఎంపిటిసిలు యాదయ్య,ఏక్బాల్,బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్,ఉప సర్పంచ్ సంగారెడ్డి,సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, లక్ష్మణ్, సంగమేష్,రాములు,ప్రసాద్, సాయి కుమార్,మహేందర్ రెడ్డి,మల్కయ్య,ఆనందం, వెంకట్, బుజంగం,ఆద్నన్, పాండురంగ రెడ్డి,బందయ్య గౌడ్,తలారి రాజు,శ్యామ్, బాలరాజ్,శేఖర్,బందయ్య, వెంకటయ్య,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.



## యు పి ఎస్ నినాదాలతో దద్దరిల్లిన ధర్నా చౌక్




### ఏప్రిల్ 1 న బ్లాక్ డే మే 1 న చలో ఢిల్లీ సెప్టెంబర్ 1 న లక్ష కళాలతో కవాతు కార్యక్రమానికి పిలుపు

కూకట్ పల్లి మార్చి 2 నీలగిరి వార్త

హైదరాబాదులోని ధర్నా చౌక్ లో తెలంగాణ రాష్ట్ర కంటిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ అధ్యక్షతన యుపిఎస్ వద్దని యుద్ధభేరి ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్ రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఇటీవల జనవరి 24న కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన గెజిట్ ప్రకారం యుపిఎస్ యూనిఫైడ్ పెన్షన్ స్కీం అనేది ఏపీలో 1 2025 నుండి అమలు చేయాలని గెజిట్లో పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నేడు ధర్నాను నిర్వహించారు ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితి ప్రజ్ఞ మాట్లాడుతూ ఈ యుపిఎస్వి విధానం అనేది కార్పొరేట్లకు ధన ప్రభావం కొనసాగించడం కోసమేనని కేంద్రం ఆర్థిక శాఖ గెజిట్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులచే వసూలు చేసిన 10.5 లక్షల కోట్ల రూపాయల్ని అప్పనంగా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా యుపిఎస్ విధానం తెచ్చి రాష్ట్ర ఉద్యోగులని గందరగోళానికి గురిచేసిందన్నారు ఇది ఏ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గానికి ఆమోదయోగ్యంగా లేదన్నారు. అసలు యుపిఎస్ లో 56 జే రూల్ ప్రకారం ఉద్యోగి కంట్రిబ్యూషన్ టెన్ పర్సెంట్ మరియు కాంట్రిబ్యూషన్ టెన్ పర్సెంట్ ఇలా సర్వీస్ మొత్తం జమ అయిన పెన్షన్ విధిని ఉద్యోగి క్లాస్ ఎకౌంటు ద్వారా యుపిఎస్ ట్రస్ట్‌కు బదిలీ చేశాకే ఉద్యోగి సర్వీస్ పెన్షన్ నిర్ణయం జరుగుతుందన్నారు. గత 15 ఏళ్లుగా సిపిఎస్ రద్దు చేసి



పాత పెన్షన్ ఇవ్వాలని పోరాటం చేస్తే ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నాం అన్నారు. ఇంకా పాత పెన్షన్ లో ఉండే డి ఏ ఆధారిత సర్వీస్ పెన్షన్ కమ్యూనికేషన్ సౌకర్యాలను సాధించుకోవాలన్న తరుణంలో ఈ యుపిఎస్ విధానం వచ్చిందన్నారు. యుపిఎస్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 1 నాడు బ్లాక్ డే గా పరిగణించి దేశంలో ప్రతి జిల్లాలో ప్రధానమంత్రి కి లేక రాస్తూ కలెక్టర్లకు వినతిపత్రం ఇవ్వడం అదేవిధంగా మే 1 నా చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి లక్ష కలా లతో కవాతు నిర్వహిస్తామని దానికి లక్షలాదిగా ఉద్యోగ ఉపాధ్యాయులు తరలిరావాలని ఆయన అన్నారు. ఈ ధర్నాలో కురాకుల శ్రీనివాస్ కోటకొండ పవన్ పూల శ్రీనివాస్ నరేంద్రరావు శ్యాంసుందర్ ప్రకాష్ మల్లికార్జున రోషన్ వెంకటేష్ మూర్తి జనగామ జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి వరంగల్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి వేలాదిగా ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యమ వీరుడు మహేందర్ రెడ్డికి ఘన నివాళులు



### ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

### రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

తెలంగాణ ఉద్యమంలో మహేందర్ రెడ్డి పాత్ర మరలేనిదని రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. మహేందర్ రెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా.. శుభప్రద్ పటేల్ తో పాటు నవాబు పేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి.. మహేందర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం,ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు. అదేవిదంగా ఉద్యమకారులను పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ



సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం వాటా అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకుండా ఉద్యమాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి,కోశాధికారి మాణిక్య రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు జగన్ రెడ్డి, మల్లేశం, జైపాల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, నాగేష్ ఉద్యమకారులు తిమ్మని శంకర్ , ప్రభాకర్ రెడ్డి కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మాణిక్ రెడ్డి, చంద్రారెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ శాసన సభ్యులు కీ.శే దుద్దిళ్ళ పాదరావు 88వ జయంతి



### పాల్గొన్న తెలంగాణ బ్రహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఆదివారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మాన్యశ్రీ కీర్తిశేషులు దుద్దిళ్ళ శ్రీపాదరావు మాజీ శాసనసభ్యులు మాజీ స్పీకర్ 88వ జయంతి ఉత్సవాలు ఘనంగా తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపా రామశర్మ అధ్యక్షతన జరిగాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి తుర్కయంజాల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తుర్కయంజాల్ కాంగ్రెస్స్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ తెలంగాణా బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, కోశాధికారి మంత్రి సునీల్, కానాల శ్యాంసుందర్రావు రంజిత్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గంపా రామారావు శర్మ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జగదీష్, కార్యదర్శి శ్రీవాత్సవ, మహిళా సభ్యులు బిందు మాధవి, సౌమ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీ కరుణాకర్ రావు, కార్యదర్శి గూడ రాజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నర్వ రాఘవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గూడ జయరాం మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ వెల్దండ శ్రీనివాస్ రావు, నరసింహారావు సుదర్శనం రామక్రిష్ణ ఇతర బ్రాహ్మణ బంధువులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో బ్రాహ్మణ బంధువుల వినియోగార్థం అపర కర్మకార్యక్రమాల కొరకు భవననిర్మాణార్థం అనువైన భూమిని కేటాయించమని కోరడంతో శాసనసభ్యుల వారు అంగీకరించి సుముఖత వ్యక్తపరుస్తూ సానుకూలంగా స్పందించారు. తదుపరి ఒక బ్రాహ్మణ మహిళకు శ్రీవైష్ణవి చారిటబుల్ ట్రస్టు తరఫున రు.6000/- చెక్కును అందచేసారు.

## మా శారద హాస్పిటల్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ముందుగా మా శారద హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ యొక్క క్యాంపకు విశేష స్పందన లభించింది సిద్దులూరు గ్రామం తో పాటు సమీప గ్రామాలు అయిన గోటాలాగూడ, పీరం పల్లి, పూలుసుమామిడి గ్రామాల నుండి ప్రజలు 248 మంది రోగులకు పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులను తీసుకోవడం జరిగింది. గ్రామస్తులు బిగ్ టీవీ .ఆధ్వర్యంలో మా శారద హాస్పిటల్ సౌజన్యంతో సిద్ధలూరు లో ఫ్రీ హెల్త్ మెగా క్యాంప్ ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు....

## నల్ల బెల్లం పటికి పట్టివేత

మద్దిరాల నీలగిరి వార్త మార్చి 3



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నల్ల బెల్లం కటికి పట్టి వేయడం జరిగినది మద్దిరాల మండల పరిధిలోని మావిళ్ళ మడవ గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ షేక్ మదర్ అను వీరిద్దరూ అన్నదమ్ములు కలిసి ప్రభుత్వం చే నిషేధించ బడిన నాటు సారాయి తయారు చేయుటకు ఉపయోగించే 30 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టికను చిత్తూరు నుండి రాజు అనే డ్రైవర్ తో %ఖజీ 40 దీ% 5858 నెంబర్ గల బొల్లోరో మ్యాక్స్ వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేయ నైనది మండలంలో ఎవరైనా నల్ల బెల్లం పటికి ఇసుక రేషన్ బియ్యం మొదలగునవి అక్రమ రవాణాకు పాల్గొనట్లయితే కఠిన చర్యలు తీసుకొనబడునని స్థానిక ఎస్సై వీరన్న హెచ్చరించారు.

## తాగునీటికి కొరత రాకుండా చూడాలి



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 2:

వేసవిలో తాగునీటికి ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె చండూరు మునిసిపల్ కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ ,చండూరు గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు.చండూరు మున్సిపాలిటీ తో పాటు, గ్రామపంచాయతీలలో జనాభా ఆధారంగా తాగునీటిని ఇవ్వాలని ,ఎక్కడైనా మిషన్ భగీరథ తాగునీటి వనరులు, బోర్లు చెడిపోయిన, మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే గుర్తించి వాటి మరమ్మతులకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని, అలాగే పైపు లైన్ లీకేజీలను అరికట్టి తాగునీర్వాల్సిందిగా ఆదేశించారు. మిషన్ భగీరథ త్రాగునీటిని కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించుకోవాలని, పశువులు, ఇండ్లు, కార్లు వంటి వాటిని శుభ్రం చేసుకునేందుకు, ఇతర అవసరాలకు మిషన్ భగీరథ తాగునీటిని వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. తాగునీటి విషయంలో అధికారులు, సిబ్బంది ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో ఉన్న జిఎస్ఎల్ ఆర్ ను పరిశీలించారు. అలాగే ఏడవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ను తనిఖీ చేశారు .అధనపు కలెక్టర్ే. శ్రీనివాస్, చండూరు ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ, పబ్లిక్ హెల్త్ డి ఈ మనోహర ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పూజిత, పంచాయతీరాజ్ ఈ ఈ , ఎంపీడీవో రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళ అదృశ్యం కలకలం

మద్దిరాల నీలగిరి వార్త మార్చి 3



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మహిళా అదృశ్యం కలకలం మండల పరిధిలోని గుంటపల్లి గ్రామంలో 10 సంవత్సరాలుగా ప్యూరిఫైడ్ వాటర్ సరఫరా చేస్తున్న మద్దిరాల గ్రామానికి చెందిన మల్లారపు వెంకన్నతో ఏర్పడిన జితేందర్ రెడ్డి కుటుంబం పరిచయం కాస్త ఉపేందర్ రెడ్డి భార్య వసంతతో ఏర్పడిన డబ్బుల లావాదేవీల బంధంగా మారినది అదే క్రమంలో మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం లో కుందూరు వసంత పేరున ఉన్న భూమిని కొనుగోలు చేసి మాయమాటలు చెప్పి 30 లక్షల రూపాయలు తీసుకున్న మారారపు వెంకన్న డబ్బుల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వసంత వెంకన్నల మధ్య గొడవలు పోలీసులకు ఫిర్యాదు చేసి 26 రోజులు కావస్తున్న కేసులో ఎటువంటి పురోగతి లేదంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ మల్లారపు వెంకన్న పై ఫిర్యాదు చేసిన వసంత కుటుంబ సభ్యులు నా భార్య జాడ చెప్పాలంటూ మొరపెట్టుకున్న భర్త కుందూరు జితేందర్ రెడ్డి మరియు కుమార్తె అమ్మ ఆచూకీ కనిపించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న కుమార్తె ఇప్పటికైనా పోలీసులు స్పందించి మల్లారపు వెంకన్న పై చర్య తీసుకుని వెంటనే మా అమ్మ ఆచూకీ తెలపాలని కోరుచున్నాము.

## నిజాయితీ చాటుకున్న కండక్టర్

### మర్చిపోయిన బ్యాగును అందించిన ఆర్టీసీ అధికారులు

### ఆర్టీసీ అధికారుల నిజాయితీని అభినందిస్తున్న ప్రజలు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్ జహిరుద్దీన్ బస్సులో ఓ మహిళ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును డిపోలో అందజేసి నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి హైదరాబాద్ వెళుతున్న బస్సులో మహిళా ప్రయాణికురాలు పెళ్లి బట్టల బ్యాగును శనివారం రాత్రి మర్చిపోయి దిగిపోయిందని కండక్టర్ గమనించి తిరిగి దేవరకొండకు తీసుకొచ్చి డిపోలో అందజేసినట్లు తెలిపారు. బాధిత మహిళా ప్రయాణికురాలు డిపోకు ఫోన్ ద్వారా బ్యాగు మర్చిపోయిన విషయం తెలియజేయడంతో డిపో అధికారులు విచారణ జరిపి ఆదివారం తిరిగి హైదరాబాద్ బస్సులో పంపించి అక్కడి కంట్రోలర్ ద్వారా మహిళా ప్రయాణికురాలికి అందజేశారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికురాలు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజాయితీ చాటుకున్న కండక్టర్‌కు డిపో అధికారులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల సిద్ధార్థ హై స్కూల్ తెలుగు మీడియం పాఠశాలలో 2000–2001 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం రోజున మండల కేంద్రంలోని సాగర్ రోడ్ లో గల కె ఆర్ కె ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ హోదాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాలలో గతంలో జరిగిన అల్లరి, అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిట్టెడి ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు,ఆంజనేయులు, శ్రీనివాస్, చంద్రమౌళి, చక్రధర్, రామకృష్ణ, యాదయ్య, పూర్వ విద్యార్థులు రూపేందర్, నాయిని అనిల్ రెడ్డి, రమావత్ రాములు నాయక్, బట్టు జంగయ్య, బూడిద శ్రీనివాస్ యాదవ్, వీరబోయిన రామాంజనేయులు, మణిపాల్ రెడ్డి, చెన్నగోని సుధాకర్, గీత, స్వాతి, షమీమ్, విజయలక్ష్మి, అనిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## 2007- 2008 ప్రగతి విద్యాలయం పెద్ద ఆడిచర్లపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నీలగిరి వార్త కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో 2007–2008 విద్యా సంవత్సరానికి చెందిన పెద్ద అడిచర్ల పెల్లి మండలంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం రోజు కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల మాంగల్య ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సాహాల నడుమ ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లపల్లి చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే విద్యను బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిజమైన ఆనందం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వడ్లపల్లి చంద్రారెడ్డి ఉపాధ్యాయులు తంగేళ్ల వెంకటరెడ్డి బొమ్మ వెంకటరమణ నారాయణ గణేష్ సరళ శోభారాణి విద్యార్థినీ విద్యార్థులు శివారెడ్డి మునావత్ రమేష్ పవన్ శర్మ శిరీష సునీత అంజలి నరేష్ సతీష్ ఆంజనేయులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రామన్న కల్యాణ కానుక



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి–రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడబిడ్డ కల్యాణ సమయంలో 2016 రూపాయలను తన సొంతంగా రామన్న కల్యాణ కానుక ను అందిస్తున్నారు. ఆదివారం కొర్రతాండలో జరిగిన కొర్ర రవి–బుజ్జి ల కుమార్తె శ్రావణి వివాహం కలకొండ తండాకు చెందిన రాజేష్ తో జరిగిన వివాహానికి హాజరై 2016 రూపాయల కానుకను అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్. సుమన్. కుమార్.భీమ్సింగ్. నవీన్.తిరుపతి. ప్రశాంత్. కృష్ణ.రమేష్. శ్రీధర్. రాజేందర్.చందు. తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఆన్లైన్ విధానం రద్దు చేయాలి

### పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్




దేవరకొండ నీలగిరి వార్త

భవన నిర్మాణ కార్మికులకు ఆన్లైన్ విధానం రద్దు చేయాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కందుకూరు లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం డిండి మండల 8వ మహాసభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మహాసభలో డిండి మాజీ ఎంపీపీ బొడ్డుపల్లి వెంకట రమణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మైనుద్దీన్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ మహాసభలో బి లింగయ్య, ఏ దేవయ్య,వి ప్రవీణ్,బి సాయిలు,నాగయ్య, ఏ చెన్నయ్య,టీ మల్లేష్, నీరంజన్, రాములు,తిరుపతయ్య,సత్తయ్య, కె శ్రీను,అయోధ్య, ఆంజనేయులు, రవి,గ్రామపంచాయతీ యునియన్ నాయకులు జవహర్ లాల్, ఏ ఉసెన్ తదితరులు పాల్గొన్నారు.

ముందుగా గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించారు.బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ జెండా ను దేవేందర్ రెడ్డి ఎగురవేయగా మీటింగ్ వద్ద వెంకటరమణ జెండా ఆవిష్కరణ చేశారు.

## వృద్ధ ఆశ్రమంలో వృద్ధ మాతలకు అన్న ప్రసాదం




### వంకేశ్వరం అజేందర్ 5వ వర్ధంతి

### వృద్ధ మాతలకు భోజనంతో పాటు పండ్లు పంపిణీ

### వృద్ధాశ్రమంలో అజేందర్ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న కుటుంబ సభ్యులు

దేవరకొండ నీలగిరి వార్త

వంకేశ్వరం అజేందర్ నీ జ్ఞాపకాలు తమ నుండి దూరమై కానరాని లోకాలకు వెళ్ళి ఐదు సంవత్సరాలు పూర్తవడంతో ఆయన జ్ఞాపకాలను తల్లిదండ్రులు.... గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆదివారం దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధామాతలకు ఒకరోజు మధ్యాహ్నం భోజనంతో పాటు పండ్లు అందించారు. చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన వంకేశ్వరం అజేందర్ ఐదు సంవత్సరాల క్రిందట అకస్మాత్తుగా మరణించడంతో తల్లిదండ్రులు అక్క బావ అన్నాలు కోడళ్ళు అల్లుళ్ళు ఐదు సంవత్సరాలుగా ఆయన లేని లోటును మరువలేక ఎక్కి ఎక్కి ఏడ్చి.. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో అజేందర్ జ్ఞాపకార్థం వర్ధంతి రోజు అన్నదానాలు వస్త్రధానాలు నిత్యవసర వస్తువులు అందిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

## నిరుపేద ముస్లింల జీవితాల్లో వెలుగు నింపడమే జమాతే ఇస్లామి హింద్ సంస్థ లక్ష్యం

### సంస్థ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్




నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

ధనవంతుల సంపదలో పేదలకు కూడా హక్కు ఉందని దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ చెప్పారని ఆయన చూపించిన మార్గంలోనే జమాతే ఇస్లామి హింద్ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తుందని సంస్థ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ (మ్యారేజ్ బ్యూరో) అన్నారు. ముస్లింల పవిత్ర ఆరాధనలకు, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన నిరుపేద ముస్లిం కుటుంబాలకు జమాతే ఇస్లామి హింద్ సంస్థ సహకారంతో పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీజేఏ ప్రెస్ క్లబ్ నందు హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన షేక్ రజియా బేగం,షేక్ రేష్మ ఫర్వీన్, షేక్ అమీనా, షేక్ అబ్బాస్ బీ, షేక్ మస్తాన్ బీ తదితర నిరుపేద ముస్లిం కుటుంబాలకు పవిత్ర రంజాన్ మాస కానుకగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు మరియు కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ పట్టణ అధ్యక్షులు షేక్ మజీద్ మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులు అందించడం పేద మహిళలు, వితంతువులకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక స్వావలంబన కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపాలనేదే జమాతే ఇస్లామి హింద్ సంస్థ లక్ష్యమని వెల్లడించారు. హుజూర్ నగర్ పట్టణంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ జమాతే ఇస్లామి హింద్ సంస్థ ఎల్లప్పుడూ సహాయక సహకారాలు అందిస్తూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో షేక్ నవాబ్ జాని, షేక్ సైదా, నందిగామ నాగేందర్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంటల మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చేయాలి




### మార్చి5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్నా

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పంటలకు మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చెయ్యాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, వరికుప్పల వెంకన్న అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో వారు మాట్లాడుతూ మద్దతు ధర నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోని లభిస్తున్నాయని, ఈ స్థితిలో పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 15% బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి కూలి పెంచాలని కోరారు. రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి క్వింటాకు500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి తుంగతుర్తి,సూర్యాపేట, కోదాడ నియోజకవర్గ రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ లు నల్లెడ మాధవరెడ్డి, మట్టిపల్లి సైదులు, దండ వెంకట్ రెడ్డి, కునుకుంట్ల సైదులు పాల్గొన్నారు.

## అందరిని ఆకర్షిస్తున్న జయ సృష్టి 2025

### జయ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫేర్ నిర్వహణ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

జయ పాఠశాలలో ఆదివారం సైన్స్ ఫెయిర్ ను జయ సృష్టి 2025 పేరుతో ఘనంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసి–33,37 నమూనాలు, నానోట్యూబ్ నమూనా ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్ మరియు ఫుడ్ కోర్టు, స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంప్ లో తల్లి దండ్రులు తమ పరీక్షలు చేయించుకొని తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర మరియు జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్ కు ముఖ్య అతిథులుగా సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్, సూర్యాపేట సెక్టోరియల్ అధికారి జనార్ధన్ పాల్గొన్నారు. సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను, ఎ శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను డైరెక్టర్లు జెల్లా. పద్మ, బింగి. జ్యోతి అభినధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభం

### 17వ వార్డు చింతలచెరువు ప్రాంత ప్రజానీకానికి శుభవార్త



నీలగిరి వార్త, సూర్యాపేట:-



సూర్యాపేట పట్టణం 17వ వార్డు చింతలచెరువు నందుగల శ్రీ అభయాంజ నేయ స్వామి దేవస్థానం యొక్క అభివృద్ధి విస్తరణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలందరూ ఆకాంక్షిస్తున్నట్టు ఆంజనేయ దేవాలయ ప్రాంత విస్తరణకు సంబంధించి గుడి వెనుక భాగంలో గల 65 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని దాతలు మరియు ప్రజల చందాల తోటి స్థలాన్ని ఖరీదు చేసి తదనంతరం దేవాలయ ప్రహరీ గోడ నిర్మాణానికి నేడు ముగ్గు పోసే శుభ కార్యక్రమాన్ని ప్రజలందరి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, గుడి ధర్మకర్త బాల్త కుమారస్వామి, మాజీ కౌన్సిలర్స్ బైరబోయిన శ్రీనివాస్, కరుణాకర్, గుడి కమిటీ పెద్దలు బోనగిరి నరసయ్య , వార్డు పెద్దలు బైరబోయిన జోగయ్య, ఐతగోనీ సైదులు, శిరంశెట్టి సైదులు, రేగట్టి లింగయ్య, రేగట్టి సైదులు(ఆటో), రేగటి శంకరయ్య, రేగటి సైదులు(ఫైనాన్స్), కొడదల బిక్షం, అల్వాల యాదయ్య, కోడిదల వీరయ్య, రేగట్టి రమేష్ , కుంచెం సురేష్, శివరాత్రి శంకర్ , కుంచెం నరేష్ , బైరబోయిన రాజు, కల్వగిరి రాంబాబు మరియు తదితరులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## పదవతరగతిలో మంచి మార్కులు సాధించాలి

### మేరెడ్డి దామోదర్ రెడ్డి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలని ఎమ్ డీ అర్ ఉన్నత పాఠశాల ఛైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్ డీ అర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువులు కష్టంతో కాకుండా ఇష్టంతో, బాధతో కాకుండా బాధ్యతతో చదువుకొని భవిష్యత్ లో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలభోలు భూపాల్ రెడ్డి, ఎఒ పింగళి నర్సిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిధిగా హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీపాదరావు కు నివాళ్లు అర్పించిన వారిలో అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఆర్.ఎస్.ఐ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పద్మశాలి కవులు రచయితలు కళాకారులకు, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం



ధీ వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ హంటర్ రోడ్ హన్మకొండ -శ్రీ వన్నాల శ్రీరాములు ఆధ్వర్యం లో పద్మశాలి కవులు, రచయితలు, కళాకారులు వివిధ రంగాలలో జాతీయ అంతర్జాతీయ వేదికల పై అవార్డులు అందుకున్న వారికి ముఖ్య అతిథిలు బండ ప్రకాష్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ అతిరథ మహారథులు చేతుల మీదుగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న సందర్భంగా ఘన సన్మానం అందుకున్న మీ చిప్ప వెంకటేశ్వర్లు నేత టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత 23 వ డివిజన్ కంటెస్టెంట్స్ కార్పొరేటర్.

# అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాలు పట్టివేత : ఎస్ఐ తాజుద్దీన్



నీలగిరి వార్త.
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి .ఐ పి ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న కంటైనర్.1 డీసీఎం 2 వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రహదారి . కొనుగోలు అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 60 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. లారీ డ్రైవర్. క్లీనర్. జియాముద్దీన్. లకావత్ బాలరాజు. సాంబశివుడు. లను అదుపులోకి తీసుకొని విచారించగా. చర్ల ప్రాంతం వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతూ. పశువులను గోశాలకు తరలిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచాన్ని ఏకం చేయగల సత్తా హిందూ ధర్మానిదే

## రాబోయే శతాబ్దం హిందూ శతాబ్దమే
## భారత్ వైపు ఆకర్షింప పడుతున్న ప్రపంచం
## మానవజన్మ సార్ధకత కోసం పాటుపడాలి
## సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 2:
ప్రపంచాన్ని ఏకం చేయగల సత్తా ఒక్క హిందూ ధర్మానికే ఉందని, ఇది భారతదేశం యొక్క గొప్పతనమని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ సగర్వంగా స్పష్టం చేశారు. ఆదివారం నగర పరిధిలోని ధంసలాపురం శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సామాజిక సమరసతావేదిక రాష్ట్ర కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి అధ్యక్షతన వేదిక ఏడవ కుటుంబ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజసూయ యాగంలో ఎంగిలి అన్నం మెతుకులను ఎత్తిన శ్రీకృష్ణుడు, తండ్రి మాట జవదాటని, ఏకపపత్ని వ్రతుడు శ్రీరామచంద్రుడు పుట్టిన భారతదేశం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన శబరి చేత ఎంగిలి పండును శ్రీ రామచంద్రుడు తిన్నాడని, మండోదరి రాకలో ఆమె నీడను చూసి లేచి సంస్కారంతో నమస్కారం చేసిన రాముడు పుట్టిన దేశం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. కన్న బిడ్డలను సంస్కారవంతులుగా గొప్ప వారిగా తీర్చిదిద్దే కుటుంబ వ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు. సమాజంలో అనుసరించే విలువలను కుటుంబ వ్యవస్థ మనకు అందిస్తుందన్నారు. ఆదిశక్తి పరాశక్తి అంటూ ప్రపంచంలోని ఇతర మతాలవారు మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను ఆరాధిస్తున్నారన్నారు. వీరనారీమణులు అహల్యాబాయి, ఝాన్సీ రాణిలను అందించిన భారత దేశ ఖ్యాతి నలు దిశలా వ్యాపించిందన్నారు. ప్రపంచ దేశాలలో స్వామి వివేకానంద ప్రసంగాలకు ఎంతో మంది ఆకర్షితులై భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తున్నారన్నారు. నాగ సాధువులు, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలు భగవంతుని చూశారని, భగవంతుడితో మాట్లాడారన్నారు. కాబోయే శతాబ్దం హిందూధర్మాదినిదేనని అప్పాల ప్రసాద్ సగర్వంగా చాటారు. దేశంలోని అన్ని కులాల్లో మహాపురుషులు జన్మించారన్నారు. భగవంతుడికి దగ్గరగా ఉంటూ భగవంతుడి నామ జపం చేయాలని, వ్యక్తిగత స్వార్ధాలు వదలాలని, పశు పక్షాదులను ప్రేమించాలని, ఆత్మావలోకనం చేసుకొని గోమాతను సేవించాలని ఇవి వేదాలలో చెప్పబడ్డాయని ఆయన అన్నారు. వీటిని అనుసరించిన వారే భారతీయులుగా పరిగణించబడతారన్నారు. మానవ జన్మ సార్ధకత కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. మగవాళ్లు మద్యాన్ని మానేయాలని స్త్రీలు సీరియల్స్ చూడటం మానివేయాలని ఆయన కోరారు. సీరియల్స్ వలన భారతదేశ సంస్కృతి సాంప్రదాయాన్ని నాశనం చేసే ప్రక్రియను చేపట్టారన్నారు అందుకోసమే వాటికి దూరంగా ఉండాలని ఆయన మహిళలను కోరారు. అంతకుముందు అహల్యాబాయి జీవిత చరిత్రను వివరించి దానిపై క్విజ్ పోటీలను నిర్వహించారు. సభకు ముందు నగర పరిధిలోని 16వ డివిజన్ పారిశుధ్య కార్మికులను నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో సామాజిక సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు బోయినపల్లి కోటిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు యలమందల మధు, కొండేటి గోపి, యార్లగడ్డ రాఘవ, జిల్లా ఉపాధ్యక్షులు తీగ రాములు, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, డాక్టర్ మారుతి బాబు, అఖిలభారత అయ్యప్ప భక్త మండలి అధ్యక్షులు తాండ్ర రాంప్రసాద్, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, దొండపాటి శ్రీనివాసరావు, సాయికుమార్, ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరావు, జిల్లా కళాకారుల అధ్యక్షులు బొమ్మగాని నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ మేడ నరేంద్ర రెడ్డి, వేదిక నగర కమిటీ కమిటీ నాయకులు నూకల మోహన్ కృష్ణ, ఎస్సీ పరిరక్షణ సమితి కన్వీనర్ శ్రావణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కురసం రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీ, నారా చంద్రబాబునాయుడుకి వరంగల్ ఎన్డీఏ కూటమి నాయకులు పాలాభిషేకం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ మామునూర్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మంచి పరిణామం అని ఎన్డీఏ కూటమిలో దేశంలో అన్ని రాష్ట్రాలకు న్యాయం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటుందని. దేశాభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర లో మామునూరు విమానాశ్రయానికి మద్దతు నిలిచిన ఎన్డీఏ పక్షా పార్టీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కేంద్ర విమానాయ శాఖ సహాయ మంత్రి సహకారాన్ని అందించిన రామ్మోహన్ నాయుడుకి తెలంగాణ రాష్ట్ర టిడిపి నాయకులు వరంగల్ జిల్లా వరంగల్ టిడిపి పార్లమెంట్ కన్వీనర్ అర్షణపల్లి విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ టిడిపి నాయకులు కళామాల మహేందర్ సరస్వతి, రాఘవ, సమ్మయ్య, వినయ్, అర్జున్, భాజపా నాయకులు మద్దెల కార్తీక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (03/03/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# కురివి వీరభద్ర స్వామిని దర్శించుకున్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఆదివారం మహబూబాబాద్ జిల్లా లో. కురవి వీరభద్ర స్వామి దర్శించుకున్న. వరంగల్ జిల్లా గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి .

# ఘనంగా కల్చరల్ ఫెస్ట్


## ఆకట్టుకున్న తెలంగాణ-కేరళ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలు.






హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ చారిత్రక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో వరంగల్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ– కేరళ రాష్ట్రాలకు సంబంధించిన కళారూపాల సంస్కృతిక ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్య తను పెంపొందించడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆదివారం చారిత్రక వేయి స్తంభాల గుడి ప్రాంగణంలో కేరళ తెలంగాణ జానపద సాంస్కృతిక ఉత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా కూరపాటి హాస్పిటల్స్, లయన్స్ ఇంటర్నేషనల్ 320%ట%, అభయ హాస్పిటల్స్, ముక్తి లేజర్ ఫైల్స్ క్లినిక్ వారు సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన కళా రూపాలైన కొల్కలి, ముటీపాటు, తిరువతిర, సాంప్రదాయ జానపద కళలను నృత్య రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన బతుకమ్మ, బోనాల విశిష్టతను తెలియజేస్తూ యువతులు ప్రదర్శనలు ఇచ్చారు. జన్ను భరత్ భాస్కర్ సారథ్యంలో ప్రదర్శించిన డప్పు కళారూపాలు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుండి బతుకమ్మ, పింగిలి మహిళా డిగ్రీ కళాశాల నుండి బోనాలు పోతురాజు, వాగ్దేవి కాలేజీ హనుమకొండ అమ్మ వారు ప్రదర్శన, కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజ నీరింగ్ కళాశాల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లారెడ్డి, కూరపాటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కూరపాటి రమేష్, అభయ్ హాస్పిటల్ డాక్టర్ గౌతమ్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ల చేతుల మీదుగా కళాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

# మాజీ స్పీకర్‌కు ఘన నివాళులు





నీలగిరి వార్త.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో శ్రీపాద రావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులు డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఫిషరీస్ వీరన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ రెడ్డి, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త.
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం తెలంగాణ ఉద్యమ వీరుడు రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య పుట్టినరోజు సందర్భంగా భీమదేవ రపల్లి మండలం ముల్కనూరు అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత బహుజన నాయకులు రాజయ్య అభిమానులు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తను ఎమ్మెల్యే పదవికి, అధికార కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష కోసం తెలంగాణ ఉద్యమ జెండా పట్టుకుని రాష్ట్ర సాధన ఉద్యమంలో బయలుదేరిన తాటికొండ రాజయ్య ఉద్యమ సమయంలో తెలంగాణ రాజన్న అనే పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగిన సందర్భం గణపురం నియోజకవర్గం లో తిరుగులేని నాయకునిగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి సేవలు అందించినటువంటి దళిత మాదిగ పులిబిడ్డ డాక్టర్ తాటికొండ రాజయ్య యావత్ రాష్ట్ర మాదిగ జాతి అస్థిత్వాన్ని కాపాడడంలో ముందుండేటువంటి వ్యక్తి మాది గల వాటా పంచుకునే దగ్గర ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిన నాడు మందకృష్ణ మాదిగ వెంట నడిచినటు వంటి నాయకుడు అని కొనియాడడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం నాయకులు ఎర్ర కార్తీక్, తెలంగాణ అంబేద్కర్ సంఘం మహిళ నాయకురాలు ములుగురి సునీత, కాంగ్రెస్ నాయకురాలు గాదపాక శారద, రమేష్ నాయుడు, బిఎస్పి సీనియర్ నాయకులు పుల్ల రామ్ కుమార్,తాడూరు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.